# ఓ కార్టూనిస్ట్ కథ

పన్నెండు పోర్షన్స్‌గల పెద్ద ఇల్లు అది.

పన్నెండూ నిండుగావున్నాయి. తెలుగువాళ్ళలో వుండే ఓ గుణం ఆపన్నెండు పోర్షన్స్‌లోని అందరికీ లోపించింది. దాంతో ఒకరిమీద వరొకరు చాడీలు చెప్పుకోకుండా ఎలాంటి పొరపచ్చాలు లేకుండా ఒకే కుటుంబంలోని సభ్యులలాగా కలసిపోయారు.

ఆ వాటాలోని అందరూ సాహితీ ప్రియులే తెలుగులో వచ్చే అన్ని వార మాసపత్రికలు ఆ కాంపౌండ్‌లోని అందరూ కలసి ఉమ్మడిగా కొంటూంటారు. ఆడవాళ్ళలాసీరియల్స్ చదవరు ఆ కాంపౌండ్‌లోని మొగ వాళ్ళకేవలం జోక్స్,కార్టూన్స్ సినిమా విశేషాలుమాత్రంచదువుతుంటారు. ఆడవాళ్ళు సీరియల్స్ గురించి చర్చించుకుంటూంటే మగవాళ్ళు కార్టూన్ తమలోతామే చెప్పుకుని నవ్వుకుంటూంటారు పేకాటమీద కార్టూన్ వస్తే పేకాట వ్యసనంగల నంబరు తొమ్మిదివాటా యజమానిని ఆటపట్టిస్తారు. మందుమీద కార్టూన్‌వస్తే నంబర్ నాలుగో వాటా యజమాని భార్యకి చూపిస్తారు ఆవిడ భర్త మందుమాస్టరు గయ్యాళి భార్యమీద కార్టూన్‌ని నంబర్ ఒకటోవాటా పెద్దమనిషికి ఆయన భార్య చూడకుండా చూపిస్తారు చీరల పిచ్చిమీద కార్టూను నంబర్ ఆరోవాటాలోని ఆవిడకి చూపిస్తారు. ఇలా దాదాపు చాలా కార్టూన్‌లు ఆకాంపౌండులోనిఎవరో ఒకరికి సంబంధించినవే.

ఓ రోజు వాటానంబర్ అయిదులోని దేవసేనరావు సాయంత్రం ఆఫీసునుంచి సరాసరి యింటికివచ్చి అందరినీ పిలిచి ఓ వార్త చెవిన వేసాడు.

కార్టూనిస్టు జీవనరావు తమ ఆఫీసుని ఇన్‌స్పెక్టు చేయడానికి హెడ్ ఆఫీస్‌నుంచి వచ్చాడు. జీవనరావు దేవసేనరావు పనిచేసే కంపెనీలో ఇంటర్నల్ ఆడిటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ మధ్యేచేరాడు.

అందరూ అరగంటసేపు అతని కార్టూన్స్ గురించిచర్చించు కున్నారు అతన్ని తమ కాంపౌండికి ఆహ్వానించదానికి నిర్ణయించు కున్నారు.

మర్నాడు సాయంత్రం జీవనరావుని దేవసేనరావు వెంటబెట్టుకొని వచ్చాడు. గతరాత్రి అతను వేసిన కార్టూన్స్‌ని పట్టుకొచ్చాడు జీవనరావు వాటిని అందరికీ చూపించాడు.

"నిన్న రాత్రే వేసాను వీటిని" చెప్పాడు.

"మీరు కార్టూన్స్ ఎప్పుడు వేస్తుంటారు?" అడిగింది ఓ పత్రికాభి మాని.

"ఏడునుంచి తొమ్మిదిదాకా. అప్పుదే మూడ్ వస్తుంది మిగతా సమయలలో వేయను".

కార్టూన్స్‌కి ఇన్‌స్పిరేషన్ గురించి గీసే విధానం గురించి వాడే కుంచె గురించి ఇలా అనేకవిషయాలమీద ప్రశ్నలడిగారుచాలా మంది. ఆ రాత్రి కాంపౌండ్‌లోని ఒకళ్ళింట్లో భోజనం చేసి తొమ్మిదిన్నరకి వెళ్ళాడు జీవనరావు మర్నాడు తమయింటికి భోజనానికి రావలసిందిగా వాటానంబర్ టూ ఇంటి యిల్లాలు ఆహ్వానిస్తే దాన్ని అంగీకరించి మరీ వెళ్ళారు.

జీవనరావు మర్నాడు రాత్రి కూడా డి.పి కొట్టాడు జీవనరావు ఎంతో సరదాగా మాట్లాడుతుంటాడు జోక్స్ యాంత్రికంగా దొర్లు తుంటాయి. అతని మాటలలో.

వాటానంబర్ సిక్స్ ఆయన తమ యింటికి భోజనానికి రమ్మనమని ఆహ్వానించడంతో ఆ మర్నాడు కూడా జీవనరావు ఆ కాంపౌండ్‌లోని వాటాదార్లు సభ్యులతో హుషారుగా గడిపాడు.

జీవనరావు బందరులో వున్న తొమ్మిది రోజులూ సాయంత్రాలు ఆ కాంపౌండ్‌లోనే గడిపి గెస్టుహౌస్‌కి రాత్రిపదిన్నరకి భోజనం అయాక బయలుదేరేవాడు.

ఇన్‌స్పెక్షన్ పూర్తి చేసుకుని అతను పదోరోజు మధ్యాహ్నం హైద్రాబాద్ వెళ్ళిపోయాడు. ఆ రోజు సాయంత్రం దేవసేనరావు ఆఫీస్ నించి ఇంటికి వచ్చాక అడిగారు అంతా.

"మీ కార్డునిసు వెళ్ళిపోయాడా?"

తలవూపాడు దేవసేనరావు

"రోజుకి పదిదాకా కార్డున్సగీస్తాడట తొమ్మిది రోజులు అతని కార్డున్స గీసే సమయంలో భోజనం మిషతో అతన్ని కార్డున్స గీయ కుండా ఆపగలిగాం అంటే దాదాపు తొంభై కార్డున్స నించి ఆంధ్ర పాఠ కులని కాపాడగలిగాం" చెప్పాడు వాటానంబర్ మూడు.

"అతని మాటల్లోని హాస్యం కార్డున్సులో చపేకనపడవెందుకో. హైద్రాబాద్‌లో కొన్ని లక్షల మంది వున్నారు వాళ్ళలో అతని అభి మానులు కానివారు వేలల్లో వుంటారు చిరునామా కనుక్కొని రోజుకొకరు భోజనానికో సినిమాకో పిలిచి అసలు కార్డున్స గీసే టైంలేకుండా చేస్తే అనే ఆలోచన మనలా వాళ్ళలో ఏ ఒక్కరికి వచ్చినా ఎంత బావుంటుంది" చెప్పాడు వాటానంబర్ పన్నెండు యజమాని.

# అందమైన కారు

పదిహేను వేల రూపాయలు అందించాడు వెంకటేశ్వర్లు రుతుపవన్‌కి ఇదరూ కరచాలనం చేశారు.

"జాగ్రత్తగా చూసుకోండి గత ఆరేళ్ళుగా ఈ కారుని సింగిల్ హేండెడ్‌గా నడుపుతున్నాను."

హెరాల్డ్ కారు తాళం చెవులగుత్తి వెంకటేశ్వర్లకి అందించి చెప్పాడు రుతుపవన్ రుతుపవన్ మనసులో కొద్దిగా వెలితి ఫీలయ్యాడు తన కారు వెంకటేశ్వర్లకి అమ్మేయడంతో.